
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
ఆదివారం 17 ఆగష్టు 2025 పేజీలు 8



# కేంద్రం నిధులతోనే పల్లెల అభివృద్ధి

- వాల్మీకులను ఎస్టిలో చేర్చేందుకుకృషి చేస్తా
- అవకాశము ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
- వాల్మీకి, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ
- మహబూబ్‌నగర్ ఎంపీ డీ.కే అరుణ



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** తెలంగాణలో బిజెపికి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ తెలిపారు. శనివారం మండలకేంద్రంలోని 18 లక్షల ఎంపీ నిధులతో చేపడుతున్న శ్రీవాల్మీకి, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శిలాఫలకాని ఆవిష్కరించి భూమిపూజ చేశారు.అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆమె తెలిపారు. కేంద్రం నిధులతో గ్రామాలలో సిసిరోడ్లు, అంగన్వాడీ



భవనాలు ,అంగన్వాడీలో పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం, వీధి దీపాలు ,స్మశాన వాటికలు నిర్మిస్తున్నామన్నారు.రేషన్ బియ్యం ఇస్తున్నామని అదేవిధంగా ముద్ర, విశ్వకర్మ రుణాలు అందిస్తూ చిరు వ్యాపారులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. రైతులకు కిసాన్ సమ్మాన్ నిధులు, ఒక ఎకరాకు ఏడాదిలో 20 వేలుచొప్పున ఎరువులపై సబ్సిడీనీ ఇస్తూ వారికి అండగా నిలుస్తున్నామన్నారు. పీఎంఆవాస్ యోజన కింద నిరుపేదలకు ఇల్లు కట్టిస్తున్నామని, గ్రామాల్లోని పొలాలలో మందులను పిచికారి చేసే డ్రోన్స్ ను కేంద్రం రైతులకు సబ్సిడీపై అందిస్తుందని ఆమె తెలిపారు.ఇచ్చిన మాట తప్పకుండా అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఘనత ప్రధాని మోడీకే దక్కిందని ఆమె తెలిపారు .ఇప్పటివరకు తెలంగాణలో 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పాలన చూశారు.ప్రస్తుతం మోసపూరిత కాంగ్రెస్ పాలన చూస్తున్నారు.ఒక్కసారి తెలంగాణలో బిజెపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి మా పాలన చూడాలని ఆమె కోరారు .రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు.సీసీ కుంట మండలంలో అన్ని గ్రామాల సర్పంచులను గెలిపించుకునే బాధ్యత నేను తీసుకుంటా నన్నారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి రూపాయి ప్రజలకు మిగతా 2లో

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**అడ్డాకుల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కందూరు, రాచాల గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నుండి మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను శనివారం దేవరకద్ర శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డి దేవరకద్రలో అందజేశారు. రాచాలకు చెందిన గొల్ల తిరుపతికి మూడులక్షల 36000లు కందూరుకు చెందిన శంకరయ్యకి 1,84,000ల విలు వచేసే చెక్కులను అందజేశారు. మండలకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల తిప్పలు



**తెలకపల్లి మేజర్ న్యూస్:** మండలకేంద్రంలో శనివారం సింగిల్ విండో ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం రైతులు ఎగబడ్డారు, ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున యూరియా బ్యాగులు అందజేయడంతో సరిపోక నిరసన వ్యక్తం అయింది, అందుబాటులో ఉన్న వరకు యూరియా బస్తాలు తదితర ఎరువులను అందజేస్తున్నామని నిర్వాహకులు చెప్తున్నారు, ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వెంటనే యూరియా బస్తాలు, ఇతర ఎరువులను దిగుమతి చేసుకొని రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఎరువులను సరఫరా చేస్తామని తెలిపారు, ఉదయం నుంచి సాయంత్రం దాకా వివిధ గ్రామాల రైతులు యూరియా కోసం తిప్పలు పడుతున్నారు, కొంతమందికి యూరియా అందకుండా పోయింది.

## డిండి డ్యాంకు సందర్శకుల తాకిడి

### - ఢిల్లీ హైకోర్టు జడ్జి రాజ్నిష్ కుమార్ గుప్తా కుటుంబం సందర్శన



**ఉప్పునుంతల, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్-నల్లగొండ జిల్లాల సరిహద్దులో ఉన్న డిండి డ్యాం ప్రాజెక్ట్ వద్ద పర్యాటకుల రద్దీ పెరిగింది. వరుసగా రెండు రోజుల సెలవులు రావడంతో శ్రీశైలం, మద్దిమడుగు, ఉమామహేశ్వరం పుణ్యక్షేత్రాలకు వెళ్లే పర్యాటకులు డిండిని తప్పక సందర్శిస్తున్నారు.ప్రాజెక్ట్ వద్ద ఉన్న న్యాచురల్ వాటర్ ఫాల్స్ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రకృతి సోయగాలను ఆస్వాదిస్తూ, ఫోటోలు దిగుతూ సందర్శకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. "ఇంత అద్భుతమైన వాటర్ ఫాల్స్‌ను మొదటిసారి చూసి మేము మంత్ర ముగ్ధులమయ్యాం" అని ఢిల్లీ హైకోర్టు జడ్జి రాజ్నిష్ కుమార్ గుప్తా గారి కుటుంబం అభిప్రాయపడ్డారు. పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, డిండి-ఉప్పునుంతల పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టి పహారా కాస్తున్నారు.

## దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు ఆదేశాలు

### - వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి











**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాలలో రోడ్లు దెబ్బతిని నీటముని గాయి దీంతో గ్రామాల్లోకి వెళ్లేందుకు రవాణా సౌకర్యాలు బంద్ అయ్యాయి శనివారం ఎం.ఎల్.ఏ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు మున్సిపల్ పరిధిలోని నాగనూలుకు వెళ్లే రహదారిలో అలుగు పారుతుంది గ్రామస్తులకు రెండు రోజులుగా రవాణా సౌకర్యాలు బంద్ అయ్యాయి ఈ విషయం పై స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడారు వెంటనే లెవెల్ బ్రిడ్జికి అంచనాలు వేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు అతితొందరగానే మంజూరు చేసి నిర్మాణం చేపడతారని తెలిపారు ఉయ్యాల వాడలో తిర్మలాపురం వెళ్లే రహదారిలో నాగర్క ర్నూల్ చెరువు నీరు వుండటం వల్ల ఆ గ్రామానికి మూడు రోజులగా రాకపో కలు బంద్ అయ్యాయి ఎం.ఎల్.ఏ అక్క డి పరిస్థితిని పరిశీలించారు పంచా యతీ రాజ్ శాఖ ఈఈ విజయ్ కుమార్ తొ మాట్లాడి అంచనాలు వేసి ఇవ్వా లని ఆదేశించారు మండలంలోని గుడిపల్లి గ్రామంలోని బిసి, యసి కాలనీల్లో పర్యటించి అక్కడి పరిస్థితిని పరిశీలించారు ఇరిగేషన్ శాఖ అధికారులు కాలువకు సంబంధించిన లైనింగ్‌కు అంచనాలు సిద్ధం చేయాలన్నారు అదేవిధంగా గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
17 ఆగస్టు 2025

## మాజీ సర్పంచ్ పాఠశాల అభివృద్ధికై లక్ష రూపాయల విరాళం



**వంగూర్ మేజర్ న్యూస్ :** విద్యార్థుల మౌలిక వసతులకు పాఠశాల అభివృద్ధికి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పోల్కంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పద్మా భాస్కర్ రెడ్డి లక్ష రూపాయలు విరాళంగా అడ్వైజరీ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల పై తీసుకున్న చొరవ వలన విద్యార్థుల భవిష్యత్తు మారబోతుందన్నారు. మండలానికి రెండు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు కావడం గర్వకారణం అన్నారు. పోల్కంపల్లి గ్రామానికిఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి అందిస్తున్న ప్రోత్సా హంతో పాటు గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు పాఠశాల అభివృద్ధి కొరకు తన వంతు సహకారాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డినిపాఠశాల అడ్వైజరీ కమిటీ ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు చీమర్ల అర్జున్ రెడ్డి సతీష్ రెడ్డి సాయన్న ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## భవాని మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని భవాని మందిరంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయంలో డోలారోహణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ అధ్యక్షులు చౌదరి అశోక్, మహిళా అధ్యక్షులు రాధా ప్రకాష్, ఆధ్వర్యంలో విజయవంతంగా చేపట్టారు. కార్యక్రమంలో డాక్టర్ సుభాష్, తుల్జారాం, సత్యనారాయణ, దత్తురావ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల ఉత్సాహం చూసి పెద్దలు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. వేడుకల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. స్థానిక భక్తులు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సత్సంగతిని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయాలు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** శ్రావణమాసం చివరి శనివారం కావడంతో మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో భక్తులతో ఆలయాలు కిక్కిరిసిపోయారు. హిందువుల పవిత్రమైన మాసమైన శ్రావణమాసం ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాసన దీక్షలు చేపడుతూ ఆలయాల దగ్గరకు వెళ్లారు.మాసం చివరి శనివారం కావడంతో, మండల పరిధిలో మహమ్మదాబాద్ శివాలయం గంగార్లపహాడ్ ఆంజనేయస్వామి ఆలయం గాధిర్యాల్ వీరహనుమాన్ ఆలయాలతో పాటు ఆయా గ్రామాలలో ఆలయాలని భక్తులు దర్శించుకున్నారు. ఆయా మండలాలకు చెందిన భక్తులు బైక్ ర్యాలీలతో వచ్చి గాధిర్యాల్ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకుంటూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## హకీంపేట క్రీడా పాఠశాలకు ఎంపికైన గిరిజన బాలుడు ప్రణీత్

### - అభినందించిన ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారక సంస్థ ఆధ్వర్యంలోని క్రీడా పాఠశాలకు లింగాలకు చెందిన బొజ్జగాని ప్రణీత్ ఎంపిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ హర్షం వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ స్కూల్ 2025 26 విద్య సంవత్సరంలో నాలుగవ తరగతి ప్రవేశ పోటీల్లో రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరుస్తూ బొజ్జగాని ప్రణీత్ హకీంపేట క్రీడ పాఠశాల కు ఎంపికయ్యాడు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల నుండి ప్రణీత్ క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం గర్వకారణమని ఉన్నారు. చదువుతోపాటు క్రీడల పట్ల సమదృష్టి కనబరుచుతూ రాణించే విధంగా ప్రోత్సహించిన ప్రణీత్ తండ్రిగారైన వర్మను అభినందించారు. క్రీడలు చదువులో అంతర్భాగం అని భవిష్యత్తులో మరిన్ని శిఖరాలు అదిరోహించాలని ఆకాంక్షించారు.

# సాతాపూర్‌లో శోభాయమానంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### - ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ రాజేశ్వరరావు



**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** మండలంలోని సాతాపూర్ గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు గ్రామ యాదవ సోదరుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో, శోభాయ మానంగా శనివారం నిర్వహించారు.గ్రామంలోని కృష్ణ మందిరాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులను శ్రీకృష్ణ వేషధారణలో అలంకరించి బండిపై విగ్రహాన్ని ఊరేగింపుగా గ్రామమంతా తీసుకెళ్లారు. ఆ తరువాత దేవాలయం సమీపంలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఉట్టిని విజయవంతంగా కైవసం చేసుకున్న యువకునికి బహుమతిగా రెండు తులాల వెండి బిళ్లను బహుమతిగా దవడరాజు అందజేశారు. అనంతరం గ్రామ ప్రజలకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివరాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ కోల సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి నారాయణరావు, వడ్డే వెంకటయ్యతో పాటు యాదవ సోదరులు దవడ తులసయ్య, నెంబర్ శ్రీను, అరిపల్లి అర్జున్, బోడ శేషయ్య, నాగరాజు, దవడ రాజు, దౌడ రవి, వీరయ్య, మల్లేష్, గంగయ్య, ఆడెం మల్లేష్, వెంకట స్వామి, రమణ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు విశేషంగా హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## నేషనల్ పీస్ అథారిటీ వారిచే డాక్టరేట్ అందుకున్న సతీష్ యాదవ్



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** గ్లోబల్ అక్రిడేషన్ కౌన్సిల్, పాండి యూనివర్సిటీ ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్..నేషనల్ పీస్ యూనివర్సిటీ వారిచే అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ గారికి పాండిచ్చేరిలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.25 సంవత్సరాలుగా సమాజ సేవకు, మరియు ప్రజా సమస్యలపై 18 ఏళ్లపాటు రాజీలేని పోరాటానికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది.గత 18 ఏళ్లుగా ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడుతూ, సామాజిక సేవలో విశేషంగా పేరు తెచ్చుకున్న వనపర్తి మాజీ కౌన్సిలర్, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్‌కి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.16 తేదీ శనివారం మధ్యానం పాండిచ్చేరి రాష్ట్రంలో గ్లోబల్ అక్రిడేషన్ కౌన్సిల్, పాండి యూనివర్సిటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో %ఖఅఙవస చీఫ్ఆశీఅ × ్రా ఖ జీ% యూనివర్సిటీ ప్రతినిధులు ఈగౌరవడాక్టరేట్‌ప్రధానం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురు ప్రముఖులకు ఈ గౌరవ డాక్టరేట్లను ప్రధానంచేయగా,తెలంగాణ రాష్ట్రం నుంచి సామాజిక సేవ బి ప్రజల శ్రేయస్సు విభాగంలో సతీష్ యాదవ్ ను ఎంపికచేసారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్య లపై నేను చేస్తున్న సేవా కార్యక్రమాలను గమనించి, నా సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ఇవ్వటం గర్వంగా ఉందని, ఈ రోజు కృష్ణాష్టమి రోజున అందుకోవడం నా అదృష్టం అని అలాగే ఇది నాకు మరింత బాధ్యతను పెంచిందనీ సతీష్ యాదవ్ తెలిపారు.నాకు లభించిన గౌరవానికి దోహదపడిన వనపర్తి పట్టణ, జిల్లా ప్రజానీకానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఇది రాబోవు కాలంలో వనపర్తి జిల్లా ప్రజలకు మరింత సేవ చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం విద్యాకేతన్ పాఠశాల విద్యార్థులతో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణ జన్మాస్మి పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో యువతి యువకులు ఆనందోఉత్సవాలతో, కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా యువజన సంఘ సభ్యులు గ్రామాలలో ఉట్టి కట్టి ఎంతో ఆసక్తికరంగా గ్రామస్తులు తిలకిస్తుండగా న్యాత్యలు చేస్తూ ఆటపాటలతో ఉట్టి కొట్టి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ప్రత్యేకంగా మహమ్మదాబాద్ భాష్యం విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు శ్రీ కృష్ణష్టమిని పండుగను జరుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుని పాటలతో ఎంతో ఉత్సవాలతో,ఉట్టి కొట్టి సంతోషాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా చిన్నారుల రాధాకృష్ణ గోపికల వేషదరణతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఆకట్టుకున్నారు

## కేంద్రం నిధులతోనే పల్లెల అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

చేరవేసే బాధ్యత నాదని, కేంద్రం ఇచ్చే పైసలతోనే ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఆమె తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కేంద్రం చేసే పనులు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని ఆమె తెలిపారు .గ్రామస్థాయిలో పార్టీ గెలిస్తేనే రాష్ట్రంలో అధికారంలోకి బిజెపి వస్తుందని ఆమె తెలిపారు.మోడీ వికసిత్ భారత్ లక్ష్యానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపారని ఆమె కోరారు.దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. మండల కేంద్రంలో వాల్మీకి కమ్యూనిటీ హాలుకు తొమ్మిది లక్షలు, ముదిరాజ్ కమ్యూనిటీ హాలుకు 9 లక్షలు ఎంపీ నిధులను మంజూరు చేశామని వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆమె కోరారు. మరల త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకుందామని ఆయాకమ్యూనిటీ కులస్తులకు తెలిపారు. అంతకుముందు శ్రీ వాల్మీకి, గంగాభవాని ఆలయాలలో ఎంపీ ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కమ్యూనిటీ కులస్తులు ఎంపీడీకే అరుణ ను శాలువాతో సత్కరించారు.

**వాల్మీకులను ఎస్టీల్లో చేర్చేందుకు కృషి చేస్తా :** బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ తెలిపారు .వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి రాగావాల్మీకి బోయ కులస్తులు ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాల్మీకి బోయాలను ఎస్టిలో చేర్చే విషయంపై కేంద్ర మంత్రినీ కలవడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందని ఆమె తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే రాజ్యసభలో ఎంపీ లక్ష్మణ్ ప్రస్తావించడం జరిగిందన్నారు.బోయ వాల్మీకులను ఎస్టిలో చేర్చేందుకు నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు.వాల్మీకి బోయలను ఎస్టిలో చేర్చే దానిపై అపోహలు వద్దని ఆమె తెలిపారు.ఎంపీ సానుకూలంగా స్పందించడం పై వాల్మీకి కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఇంచార్జ్ డోకూరు పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర అసెంబ్లీ ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మెట్టుగాడి శ్రీనివాస్, బిజెపి జాతీయ కౌన్సిల్ నెంబర్ పద్మజా రెడ్డి, రాష్ట్ర నాయకులు యజ్ఞభూపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్, కో కన్వీనర్ భరత్ భూషణ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ రాము, బిజెపి మండల అధ్యక్షులు దశరథ్, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, రాములు, హరినాథ్ జి, నరేందర్ జి, మాసన్న, ఆకుల అంజన్న, సి వేణుగోపాల్, లంకల రవి, వనం నాగేష్, నర్సింలు యాదవ్, బాలస్వామి యాదవ్, మహేందర్ యాదవ్, నరేష్, కావలి అంజన్న, బాలచందర్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలి

### - ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప అన్నారు. శ్రావణమాసం నాలుగవ శనివారం నిర్వహించే గట్టు చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థాన కమిటీ సభ్యులు వెన్న ఈశ్వరప్పను ఘనంగా సన్మానించారు. దేవస్థానం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి,ఆశన్న,విజయ్ కుమార్, బిజెపి ఉపాధ్యక్షులు మల్కయ్య, భద్రేశ్వర్, కిషన్ సెల్ అధ్యక్షులు సంటెం వెంకటయ్య, కురుమయ్య, శ్రీనివాస్ గౌడ్,నరేందర్, కృష్ణయ్య,రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాతరగడ్డ ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు



**కోస్గి మేజర్ న్యూస్:** ఆహ్లాదకరమైన వాతావరణంలో పచ్చటి పంట పొలాలలో కన్విందు చేస్తూ కోస్గి పట్టణ శివారులో వెలసిన పాతర గడ్డ ఆంజనేయస్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా ఆంజనేయస్వామి జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటారు. కోసి పట్టణంతోపాటు శివారు గ్రామాలనుండి ప్రజలు తండోపతండాలుగా జాతర ఉత్సవాలకు హాజరై ఆంజనేయ స్వామిని దర్శించుకుంటారు. ఆలయ పూజారులు రాజేష్ శర్మ, గోపి, మధుసూదన్ శర్మలు పూజా కార్యక్రమాలతో జాతర ఉత్సవాలను ప్రారంభిస్తారు. శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకుని రైతులు తమ పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ ఎడ్లబండ్లతో స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహిస్తారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని స్వామివారికి నైవేద్యాలను సమర్పిస్తారు. జాతర ఉత్సవాల సందర్భంగా యువజన సంఘాల సభ్యులు జాతరలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జాతరలో పిల్లలు పెద్దలు మిఠాయిలు, బొమ్మలను కనుగోలు చేస్తూ పెద్ద ఎత్తున ప్రజలు జాతర ఉత్సవాలకు హాజరవుతారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు



**మక్తల్ మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో పట్టణంలోని ఎల్లమ్మ కుంట రోడ్‌లో ఉన్న జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో లయన్స్ క్లబ్ మక్తల్ అధ్యక్షుడు సత్యాంజనేయులు సహకారంతో విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలు ఉన్న వారికి మందులను అందజేశారు. కంటి ఆరోగ్యానికి సహకరించే కూరగాయలు,పండ్లు, ఆహారం తీసుకోవాలని సూచించారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్న చందాన కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మక్తల్ అధ్యక్షుడు సత్యాంజనేయులు, కార్యదర్శి అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, సభ్యులు అంబాదాస్ రావు, వాకిటి రమేశ్, కంటి వైద్య నిపుణులు శంకర్ పాల్గొన్నారు.

## హిందూ జాగృతి పిలుపు



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మెయిన్ బజార్ హనుమాన్ మందిరం వద్ద శనివారం విశ్వహిందూ పరిషత్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కాషాయ పతాకావిష్కరణ జరిగింది. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా ఉపాధ్యక్షుడు యంగలి రాములు పిలుపునిచ్చారు. హిందువుల జాగృతి కోసం 1964లో ముంబైలో వీహెచ్‌పి స్థాపించబడిందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భీమరాజు, ప్రఖండ అధ్యక్షుడు వెంకట్ నారాయణ, ఆర్ఎస్ఎస్ నాయకులు నరసింగప్ప, నాయకులు అనిల్, భరత్ అడ్వకేట్, జి భాస్కర్, కొండన్ గోపాల్, రణవీర్, జి రమేష్, సురం ప్రకాష్, మొగులై నరేష్, శ్రీకాంత్, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో జరిగే పి.డి.ఎస్.యూ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### - ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం




**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్:** శనివారం రోజు వనపర్తి పట్టణంలోని పిడిఎస్ యు జిల్లా కార్యాలయంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ఎం వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం వెంకటరెడ్డి, ఎ సాంబ లు మాట్లాడారు. దేశ స్వాతంత్రం కొరకు బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో అమరులైన జాతీయ ఉద్యమ అమరుల స్ఫూర్తి, తెలంగాణ, నగ్జల్బరీ, శ్రీకాకుళ, గోదావరిలోయ రైతంగా పోరాటాల ప్రేరణతో, సామ్రాజ్యవాద వ్యతిరేక చిహ్నం చేగువేరా స్ఫూర్తితో తెలుగు నేలపై ఐదు దశాబ్దాల క్రితం ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా పురుడోసుకున్న ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం శాస్త్రీయ విద్యా సాధనే లక్ష్యంతో, సమసమాజ స్థాపనకై పోరాడుతూ అమరులైన ఎందరో విద్యార్థి అమరవీరుల తెగువతో విద్యార్థి లోకంలో తిరుగులేని శక్తిగా నిలిచింది. విద్యారంగ సమస్యలపై రాజీలేని ఉద్యమాలను నిర్వహిస్తూ, సమాజంలో ఉన్న వివక్షతలపై జరిగిన, జరుగుతున్న పోరాటాల్లో భాగస్వామ్యం అవుతూ వస్తుంది. ఇంతటి చరిత్ర కలిగిన పిడిఎస్ యుతెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో నిర్వహించాలని పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది.రాష్ట్రంలో విద్య వ్యవస్థ గాడి తప్పింది. ప్రభుత్వ విద్యారంగంపై పాలకులు కనీస దృష్టి సారించడం లేదు. దీనివలన అందరికీ ఉచితంగా అందవలసిన విద్య కొందరికి కూడా అందడం లేదు. ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయి. వీటిని పరిష్కరించే నాథుడే కరువయ్యారు. ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలను ఆసరా చేసుకొని నాణ్యమైన విద్య పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపార సరుకుగా చూస్తూ వేలల్లో, లక్షల రూపాయలను ఫీజులు, డొనేషన్ల పేరుతో వసూళ్లు చేస్తున్నారు. వీటిని నియంత్రణ చేయాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తున్నట్టు వ్యవహరిస్తూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ వాటి అభివృద్ధికి పరోక్షంగా మద్దతిస్తున్నారు.గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందవలసిన స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్స్ నేటికీ పెండింగ్ లోనే ఉన్నాయి. గురుకులాలలో ఫుడ్ పాయిజన్ జరుగుతుంటే సంబంధిత అధికారుల పర్యవేక్షణ తప్ప పరిష్కార చర్యలు ఏమీ లేవు. ఎన్నికల సందర్భంగా నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూలు అని ఇచ్చిన హామీని హామీకే పరిమితం చేశారు. కార్పొరేట్ కళాశాలలో విద్యార్థులు ఆత్మహత్యలు ఎన్ని జరిగిన ఆయా కళాశాలపై అధికారుల చర్యలు శూన్యంగా ఉన్నాయి. రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ ఉన్నత విద్యను పేద విద్యార్థులకు దూరం చేస్తున్నారు. కళాశాలలకు విచ్చలవిడిగా అటనామస్ ఇస్తూ విద్యా ప్రమాణాలను తగ్గిస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ కి నేటికీ మంత్రిని కేటాయించలేదంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధితో ఉందో రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులు తెలియజేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం 20-20 ని అమలు చేస్తుంది. తద్వారా విద్యకు మత రంగు పులిమి విద్యార్థులను మతోన్మాదులుగా తయారు చేయబోతుంది. రాష్ట్ర యూనివర్సిటీలపై పెత్తనం కొరకు యూజీసీ నిబంధనలను సవరణ చేసింది. సెంట్రల్ యూనివర్సిటీలో జరుగుతున్న అనేక అల్లర్లు అవి చేస్తున్న రౌడీ మూకలకు పరోక్ష మద్దతు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర యూనివర్సిటీలో తన జోక్యం కొరకు పావులు కదుపుతుంది. ఇప్పటికే దేశంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ పరం చేసిన కేంద్ర ప్రభుత్వం విద్యను కూడా కార్పొరేట్ హస్త గతం చేయబోతుంది. సిలబస్ లో లౌకిక అనే పదాన్ని తొలగించాలని, శాస్త్రీయ దృక్పథం ఉన్న అంశాలు, చరిత్రలో తిరుగుబాటు వీరుల చరిత్రను తొలగించాలని తీవ్ర ప్రయత్నం చేస్తుంది. ఇలాంటి తరుణంలో ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారం, కనీస వసతుల ఏర్పాటుకై ఉద్యమించాలని, విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీ కరణ ,కాషాయకరణను ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిడిఎసు యు తెలియజేస్తుంది. అందుకొరకు గత ఉద్యమాలను సమీక్షించుకుంటూ భవిష్యత్తు ఉద్యమాలకు కర్తవ్యాలను రూపొందించుకొనుటకు అక్టోబర్ 28, 29, 30 తేదీలలో వనపర్తి జిల్లా కేంద్రంలో 4వ రాష్ట్ర మహాసభలను జరుపుకోబోతుంది. విద్యార్థులు ఈ సభలను జయప్రదం చేయాలని, మేధావులు, కార్మికులు, కర్షకులు, అన్ని వర్గాల ప్రజలు తమ పూర్తి మద్దతు తెలియజేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సతీష్, ఆర్ రంజిత్, సహాయ కార్యదర్శులు కే గణేష్, కే పవన్ రాష్ట్రనాయకులు జే గణేష్, బి వంశీ, సాంబతదితరులు పాల్గొన్నారు.

## సాతాపూర్ యువత స్ఫూర్తిదాయకం పదవ తరగతిలో టాపర్ శిరీషకు ఆర్థిక సహాయం

### - పదవతరగతిలో ఈ సంవత్సరం 100% ఫలితాలు సాధించాలి కాంగ్రెస్ నాయకులు శివా రాజేశ్వరరావు



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** పదవ తరగతి ఫలితాల్లో స్కూల్ టాపర్‌గా నిలిచిన విద్యార్థినిని గ్రామ యువత ప్రోత్సహించడం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. 2025 %ూాజ% పరీక్షల్లో 506 మార్కులు సాధించిన శిరీషకు సాతాపూర్ గ్రామ పంచాయతీ టీం యువకులు ఆర్థిక సహాయం అందించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సాతాపూర్ %ళ్లాూ% హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థిని శిరీషకు శాలువాతో సన్మానం చేసి రూ.5,000 నగదు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివరాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శివరాజేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు మరింత చురుకుదనం కలిగిస్తాయి. కష్టపడి చదివి విద్యార్థులు పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, గ్రామ యువత అండగా ఉంటే విద్యార్థులను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు మేము కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోల సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి వద్దే వెంకటయ్య, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ గౌతు లచ్చన్నకు జయంతి నివాళులు అర్పించిన బీసీ సమాజ్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధులు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, కార్మిక నేత స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ వివిధ కుల సంఘ నాయకులు,పెద్దలు, విద్యార్థి సంఘ నాయకులతో కలిసి శనివారం ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ,భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అని పిలిపించుకునేంత గౌరవం దక్కించుకున్న వ్యక్తి గౌతులచ్చన్న అని అన్నారు.అనేకమంది జాతీయ నాయకులతో కలిసి స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని చాలా నెలలుగా జైలు జీవితం గడిపిన గొప్ప కార్యదీక్షపరుడు సర్దార్ గౌతు లచ్చన్న అని వారు కొనియాడారు. చిన్న రాష్ట్రాలు కావాలని, మరి చెన్నారెడ్డి తో కలిసి ప్రత్యేక తెలంగాణ కొరకు చేతులు కలిపి తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని వివరిస్తూ ఒక పుస్తకం కూడా రాసిన వ్యక్తి అని, రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని, అంటరానితనంపై పోరాడుతూ హరిజననులకు దేవాలయాలలో ప్రవేశం కొరకు కృషి సలిపిన వ్యక్తి లచ్చన్న అని శ్రీనివాస్ సాగర్ తెలిపారు. స్వాతంత్ర ఉద్యమంలో పోరాట యోధునిగా ఎన్నో ఉద్యమాలు నడిపాడని, జమీందారీ వర్గాల వ్యతిరేక వీరునిగా ప్రజా హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, జాంద్ర సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు మహేందర్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, రజక సంఘం నూతన అధ్యక్షుడు దుర్గేష్, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లేష్, బిసి విద్యార్థి సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి సుకుమార్, గౌడ సంఘం నాయకులు వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి సాయి కృష్ణ ఉదారత్వం

### - వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.1,00,111 విరాళం అందజేత

### - మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అభినందన



**బాలానగర్ మేజర్‌న్యూస్:** బాలానగర్ మండల మాజీ జెడ్పిటిసి సాయికృష్ణ ఉదారత్వం చాటుకున్నారు షాద్నగర్ పట్టణంలోని ఫరూక్నగర్‌లో గల వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం మంచిరేవుల సాయి కృష్ణ మరియు ఆయన కుమారుడు మంచిరేవుల రాజశేఖర్ ఆలయ అభివృద్ధి కోసం ముందుకు వచ్చారు ఈ సందర్భంగా షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు మాట్లాడుతూ వెంకన్న దీవెనలు అందరి పైన ఉండాలని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతో ముందుకు నడిచి ఆలయాల అభివృద్ధికి సహకరించాలని ఫరూక్ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయఅభివృద్ధి కోసం మాజీ జెడ్పిటిసి సాయికృష్ణ రూ.1,00,111 విరాళంగా అందించారనీ ఆలయాభివృద్ధికి తమ సహకారాన్ని అందిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. మాజీ జడ్పిటిసి సాయికృష్ణ మాట్లాడుతూ ఒకప్పుడు అభివృద్ధి లేక వెలవెల బోయిన ఈ ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్‌కు కృతిన



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి అండర్15 వాలీబాల్ క్రీడలకు మండల పరిధిలోని పోమాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ,తరగతి చదువుతున్న కృతిన అనే విద్యార్థి బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయి వాలీబాల్ కు ఎంపికైనట్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు ఖాజామైనుద్దీన్ తెలిపారు,త్వరలో రాష్ట్రస్థాయిలో హైదరాబాదులో జరిగే వాలీబాల్ క్రీడలల్లో కృతిన పాల్గొననుంది. ఈ సందర్భంగా కృతినకు పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## శ్రీ తిమ్మప్ప స్వామికి భక్తుల పూజలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శని వారం సందర్భంగా భక్తు లు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బల్లారికి చెందిన వరలక్ష్మి శంకర్ రెడ్డి దంపతులు అన్న దానం ఏర్పాటుచేసి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, వాల్మీకి పూజారులు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్గో హమాలి కార్మికుల కూలీ రేట్లు పెంచాలి

### - ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్




**పాలమూరు మేజర్ న్యూస్:** ఆర్టీసీ కార్గో హమాలీ కార్మికుల కూలీ రెట్లు పెంచాలని ఏఐటీ యూసీ జిల్లా కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కార్గో హమాలీ కార్మికుల సమస్యలపై సర్వే చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ పోర్టు రంగాన్ని ఆర్టీసీ యాజమాన్యం నిర్వహించేదని, ప్రస్తుతం కార్గో నిర్వహణను టెండర్ల ద్వారా ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పిందని,ఫలితంగా ట్రాన్స్ పోర్ట్ రంగం లో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులు సిబ్బందికీ శ్రమకు తగిన వేతనం అందక లేదని,శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పొట్ట కొట్టటం దుర్మార్గమని, హమాలి రేట్లు పెంచి కార్మికులను ఆదుకోవాలని, లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు ఎస్. దేవానంద్, కార్గో హమాలీ కార్మికులు కె.రాములు, ఎం. రవికుమార్, సతీష్, నరేష్, సుధీర్ పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** అడ్డాకుల మండలంలో శనివారం కృష్ణాష్టిమి వేడుకలు, యాదవులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. అడ్డాకుల మండల కేంద్రంలో యాదవ యువకులు శ్రీకృష్ణ విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. ఉట్టిని గ్రామ వీధుల్లో ఊరేగించి శ్రీ శివాంజనేయ దేవాల యంలో ఉట్టికొట్టే వేడుకలు నిర్వహించారు. దేవరకద్ర శాసనసభ్యుడు జి.మధుసూదన్ రెడ్డి పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు, ఉట్టికి పూజలు నిర్వహించి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించి కార్యక్రమాన్ని తిలకించారు. పాఠశాలల విద్యార్థులు గోపిక, శ్రీకృష్ణ వేషధారణతో అలరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో న్యూ గీతాంజలి హై స్కూల్ చిన్నారులు ప్రిన్సిపాల్ అరుణ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంఈఓ నాగ్యా నాయక్ ఆధ్వర్యంలో విద్యా ర్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో స్వామివారి పల్లకీసేవ, ఊరేగింపు నిర్వహించారు. నవాబుపేట్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలో ఉన్న శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారులతో పలువురిని ఆకట్టుకున్నాయి. ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. శ్వేతా విద్యామందిర్ హైస్కూల్ చైర్మన్ నరేందర్ జి,ప్రధానోపాధ్యాయురాలు సుహారా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** కృష్ణాష్టమి సందర్భంగా శనివారం అచ్చంపేట పట్టణంలో గోకుల్ నగర్ కాలనీలో శ్రీకృష్ణ దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం తెల్లవారుజామున 6 గంటలకు తొట్టెల కార్యక్రమం తదుపరి అభిషేకాలు అర్చన కార్యక్రమాలు మరియు శ్రీ కృష్ణ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు తో పాటు మాజీ సర్పంచ్ గార్లపాటి ఇందిరమ్మ, మాజీ ఎంపీపీ రామనాథం, దేవాలయం కమిటీ సభ్యులు స్థానిక మహిళలు, చిన్నారులు, పాల్గొన్నారు.

**మాగనూరు మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని మార్గదర్శి విద్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు ,మహా నైవేద్యం సమర్పించి దర్శించుకున్నారు. అనంతరం శ్రీకృష్ణ ఉత్సవ విగ్రహాన్ని వాహనంపై ఉంచి సాంస్కృతి, కార్యక్రమాలు, నృత్యాలతో గ్రామంలో పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. పాఠశాలవద్ద ఏర్పాటుచేసిన పాలవుట్ల కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల ఉట్టిని కొట్టడానికి పోటీ పడారు. పాలవుట్లను కొట్టిన సీనియర్, జూనియర్, విద్యార్థులకు రూ.1 వెయ్యి 116 లు బహుమానం అందించారు. పాఠశాల మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రహ్లాద్ రెడ్డి, కరస్పాండెంట్ డి.నరసింహులు, ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు వనిత, మహేష్, ఆకాష్, నర్మదా, నాగేశ్వరి, వెంకటయ్యగౌడ్, మంజుల, తరుణ, రేణుక, నర్సమ్మ, సోనాలి, మహేశ్వరి, జి.రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** దేవీనగర్, శివాజీ నగర్, రుద్రానగర్, కార్గిల్ చౌరస్తా, భరత్‌నగర్ కాలనీలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పాలాభిషేకాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు బాలకృష్ణ, రాధా వేషధారణలో ఆకట్టుకున్నారు. గోపికల క్రీడలు, దహిహాండీ పోటీలు, జానపద కళారూపాలు వేడుకలకు జాతర వాతావరణాన్ని తీసుకువచ్చాయి. కాలనీవాసులు పూలు, విద్యుత్ దీపాలతో ఆలయాలను అలంకరించారు.

**కేటి దొడ్డి మేజర్ న్యూస్:** మండలంలోని వివిధ ఆలయాల్లో శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని ప్రత్యేకపూజలు చేశారు. శ్రీకృష్ణుని వేషధారణతో అలరించిన చిన్నారులు యువత గ్రామా ల్లో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణ ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణునికి వెన్నతో నైవేద్యాలు భక్తులు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ప్రతి ఏటా శ్రీ కృష్ణాష్టమి ఎంతో ఘనంగా జరుపుకుం టామని శ్రీకృష్ణ భక్తులు తెలియజేశారు.

**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రెసిడెంట్ కరుణాకర్ యాదవ్. చైర్మన్. రంజిత్ కుమార్. శశి యాదవ్. సాయిల్ యాదవ్. నాగన్న యాదవ్. రాములు యాదవ్ పాల్గొన్నారు.

**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా మండలంలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. చిన్నారులు రాధా, కృష్ణుల వేషధారణలో ముచ్చటగా అలరించారు. సంప్రదాయ దుస్తులు, పూలదండలు, మకుటాలతో అలంకరించబడిన బాలబాలికలు వేదికపై నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లలకు ఉత్సాహపూరిత అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తి భావనతో వేడుకలు నిర్వహించడం ద్వారా పిల్లల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడం ముఖ్యమని పేర్కొన్నారు.
















**మరికల్ మేజర్‌న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామ పరిధిలోగల గౌతమ్ మోడల్ హైస్కూల్లో కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా ఆనందంగా విద్యార్థులు గోపికలు బాలకృష్ణుడి వేషాలలో అలారించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి ఆహ్వానించి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆణిగుమణిగా ఉన్న విద్యార్థుల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నావని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొనడం జరిగింది.













## ఘనంగా వరహాగిరి గట్టు చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు



**గండీడ్ మేజర్‌న్యూస్:** గండీడ్‌మండలంలోని గోవిందుపల్లి గ్రామం సమీపంలో వెలసిన గట్టు చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏడాది శ్రావణమాసం నాలుగవ శనివారం స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. గండీడ్, మహమ్మదాబాద్, కోస్గి, మద్దూరు, గుండుమల మండలాల నుంచి వేలాది మంది భక్తులు స్వామివారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం కమిటీ మెంబర్స్, ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

## ఊట్కూర్ పెద్ద చెరువు కళకళలాడుతుంది

### - అలుగు వెళ్లే స్థాయికి చేరిన నీరు

### రైతులు, మత్స్యకారుల ఆనందం



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** గతవారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో ఊట్కూర్ పెద్ద చెరువు శనివారం నాటికి అలుగు వెళ్లే స్థాయికి చేరుకుంది. 797 ఎకరాల ఆయకట్టుతో ఉన్న ఈ చెరువు నిండిపోవడంతో గ్రామం మొత్తం ఉత్సాహభరితంగా మారింది. చెరువులో నీరు నిల్వ కావడం రైతుల్లో ఆశలు నింపింది. భూగర్భజలాలు పెరగడంతో బోర్లు, బావులు నిండిపోతాయన్న నమ్మకంతో రాబోయే సాగు సీజన్ పట్ల వారు ఆశాజనకంగా ఉన్నారు. "చెరువు నిండిపోవడం వల్ల పంటలపై పూర్తి నమ్మకం ఏర్పడింది" అని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా, చెరువు కళకళలాడుతుండడంతో మత్స్యకారులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నీటి నిల్వ పెరిగినందువల్ల చేపల ఉత్పత్తి పెరుగుతుందని వారు భావిస్తున్నారు. అయితే, గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ చేపట్టలేదన్న ఆందోళనను కూడా వెలిబుచ్చారు. "ఇప్పుడైనా ప్రభుత్వం నుండి చేప పిల్లల పంపిణీ చేయాలని మేము కోరుకుంటున్నాము" అని మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు.

## బడికి బీరువా గుడికి పంచలోహ విగ్రహాల బహుకరణ



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలంలోని నిజాంబాద్ గ్రామానికి చెందిన బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఖానాపురం భాస్కర్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రా వమంలో గల ప్రాథమిక పాఠశాల కు కానుకగా 13 వేల విలువ గల బీరువాని బహూకరించడం జరిగింది. దీంతోపాటు పెళ్లిరోజు సందర్భంగా గ్రామంలోని హనుమాన్ దేవాలయంకి 8 కెమెరాలతో సీసీటీవీ సిస్టం సీతారాముల సమేత లక్ష్మణ ఆంజనేయ స్వామి పంచలోహ ఉత్స వ విగ్రహాలనుబహుకరించడంతోపాటు విగ్రహాల భద్రతకు బీరువాను దేవాలయానికి అందజేశారు. అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు తోట బాలరాజు 3 వేలకు పైగా విలువ గల బహుమానాలను అందజేయడం జరిగింది. వీరితోపాటు జల్లెల్ల సురేష్ విద్యార్థులందరికీ టై బెల్ట్ లు ఇప్పిస్తానని చెప్పడం జరిగింది. దీంతో పాఠశాల యాజమాన్యం తరుపున ప్రధానోపాధ్యాయులు దినేష్ కుమార్ వారికి ధన్యవాదాలు తెలియజేయడంతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నడిగడ్డలో "రహదారుల" కష్టాలు

**- అభివృద్ధికి నోచుకోని ఆర్అండ్‌బి రోడ్లు**
**- ప్రయాణికులకు తప్పని తిప్పలు**
**- పట్టించుకోని అధికారులు, పాలకులు**





**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** నడిగడ్డగా పేరుగాంచిన జోగులాంబ గద్వాల జిల్లాలో ఆర్అండ్‌బీ రోడ్లపరిస్థితి అధ్వానంగా తయారయింది. అడుగడుగునా రహదారులు గుంతలతో దర్శనమిస్తూ ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులు గోతులమయంగా మారాయని, ఈ విషయంలో అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని జిల్లా ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వాలు మారినా రహదారులు మాత్రం మారడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలో రహదారులు అధ్వానంగా ఉన్నా గుంతలను పూడ్చేందుకు అధికారులు మరియు పాలకులు పట్టించుకోకపో వడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో రోజు రోజుకు వాహనాలు నిత్యం రోడ్లలో పెద్ద ఎత్తున సంచరిస్తుండటంతో గుంతలయమంగా మారిన రోడ్లలో ద్విచక్ర వాహనాలు, కార్లు వెళ్లడానికి తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోడ్డు పూర్తి మొత్తం గుంతలమయంగా మారడంతో జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతినిత్యం ప్రయాణం నరకయాతనగా ఉందని రోడ్లను గుంతలు లేకుండా చేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. అధ్వానంగా మారిన రహదారులు..

●ఆర్అండ్‌బి రోడ్లు అధ్వానంగా మారాయి. వర్షాలు కురిసిన ప్రతిసారి రోడ్లు దెబ్బ తినడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ధరూర్ నుండి మన్నాపురం,చింతరేవుల,జూరాల ప్రాజెక్టు మరియు రేవులపల్లి అలాగే మన్నాపురం నుండి గుడ్డెందొడ్డి,నెట్టెంపాడు, నీలహళ్లి,ఉప్పేరు,చింతరేవుల గ్రామాలకు వెళ్లే రహదారుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. కేటి దొడ్డి మండలంలోని పాతపాలెం నుండి వెంకటాపురం గ్రామానికి వెళ్లే రోడ్డు బీటి రోడ్డులేక కంకర పరచిన రోడ్డుపై ఏళ్ల తరబడి రాకపోకలు కొనసాగుతు న్నాయి. గద్వాల నుండి సంఘాల మీదుగా వెళ్లే రోడ్డు కూడా అదే పరిస్థితి ఏర్పడింది. అభివృద్ధికి నోచుకోని పరిస్థితి. జిల్లాలో ఏళ్ల తరబడి రహదారులు అభివృద్ధికి నోచుకోవడం లేదు. వర్షాలు కురిసిన ప్రతిసారి గుంతలో నీరు నిల్వ ఉండి ఎక్కువ మోతాదులో కురిసిన వర్షాలకు బీటీ రోడ్లు కోతకు గురవుతున్నాయి. దీంతో పాదాచారులకు తప్పని తిప్పలుగా మారింది. అత్యవసర సమయాల్లో ప్రజలు వివిధ మండలాలకు వెళ్లాల్సి వస్తే నరకయాతనే దిక్కు. ఇప్పటికైనా అధికారులు మరియు పాలకులు స్పందించి సమస్య లేకుండా బీటీ రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని సమస్యను తీర్చాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**నిధుల మంజూరుకై నివేదిక పంపించాం..**

గద్వాల, రాయచూర్ రోడ్డు గుంతలు ఉన్నచోట ప్రస్తు తం మట్టి వేయించాం. ధరూర్ నుండి జూరాల ప్రాజెక్టు వరకు అలాగే సంగాల నుండి బిజ్వారం వెళ్లే రహ దారులు గుంతలు ఉన్న మాట వాస్తవమే. వాటి మర మ్మతుల ప్రక్రియ కోసం నిధులు మంజూరుకై ప్రభుత్వానికి నివేదికలు పంపించాం. నిధులు రాగానే మరమ్మతులు ప్రారంభిస్తాం.

***- రామకృష్ణ. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గద్వాల***



***నరకయాతన అనుభవిస్తున్నాం...*** 10 సంవత్సరాల నుండి బీటీ రోడ్డు నిర్మాణం లేక నీలహళ్లి నుండి పాతపాలెం వరకు కంకర పరిచి వదిలేశారు. ఆ రోడ్డుపై మైలగడ్డ వరకు ప్రయాణం చేయాలంటే నరకయాతన అనుభవిస్తున్నాం. ప్రభుత్వాలు మరియు పాలకులు మారినా మా కష్టాలు మారడం లేదు. వెంటనే ఆర్అండ్‌బి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాం.

***- ఆకుల సుభాష్. కె.టి.దొడ్డి మండలం***



***మా గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదు..*** మా గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక చాలా రోజుల నుంచి గుంతల రోడ్లపై ప్రయాణం చేసి విసుగు చెందుతున్నాం. గత పది సంవత్సరాల నుంచి నేను ఆటో నడుపుతున్న ఎక్కడ ప్రమాదం జరుగుతుందో అన్న భయంతో ప్రయాణం చేస్తున్నాం.

***- ఆటో జయన్న. ధరూర్ మండలం***



***అధికారులు స్పందించాలి..*** సంగాల నుండి బిజ్వారం గ్రామానికి వెళ్లాలంటే రహదారులు అన్ని అడుగడుగునా గుంతలే దర్శనమిస్తున్నాయి. ప్రయాణం చేయాలంటేనే ప్రాణాల మీదకు వస్తుంది. అధికారుల స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

***- ఎండి.జహీర్. మల్దకల్ మండలం***

## అక్షర పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణా జన్మష్టమి వేడుకలు







**పాలమూరు మేజర్‌న్యూస్:** పట్టణం లోని కురిహినిశెట్టి కాలనీ అక్షర హైస్కూల్లో శనివారం శ్రీకృష్ణ జన్మా ష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు ధరించి, కోలాటం ఆడుతూ, నృత్యం ప్రదర్శిస్తూ అత్యంత ఉత్సాహపరిత వాతావర ణంలో ఉట్లు కొట్టిఅందరిని అలరింప చేశారు. కార్యక్రమంలో రమా మొగులప్ప, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కాలనీ ప్రజలు పాల్గొని వేడుకల్లో పాల్గొన్న బాల బాలికలను అభినందించారు. కరెస్పాండెంట్ రమా మొగులప్ప మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతీయ సాంప్రదాయ పండుగలు అత్యంత గొప్పవని, చదువుతో పాటు సంస్కృతి సాంప్రదాయాల గొప్పదనాన్ని విద్యార్థులకు తెలియజే యాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.










## బాధితులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోండి

### సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి, ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బాధితులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూషమోని ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో సీపీఎం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా గత 25 సంవత్సరాల క్రితం గ్రామంలోని సర్వేనెంబర్ 281/2లో 8 ఎకరాల భూమిలో 165 మందికి ఒక్కొక్కరికి 136 గజాల చొప్పున ఇళ్ల స్థలం కేటాయించి పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేశారు. సర్వేనెంబర్ 273/2లో రెండు ఎకరాలలో 121 గజం చొప్పున 41 మందికి ప్లాట్లు కేటాయించి సర్టిఫికెట్లు ఇచ్చారు. 25 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు పంపిణీ చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్న కట్టుకోవడానికి ఇంటి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని బాధితులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్, నిరంజన్, బీఎస్పీ నాయకులు పరమేశ్వర్, గ్రామస్తులు రామస్వామి, విజయ్ ,శివ ఉన్నారు.

## సమాచార హక్కుచట్టం సాధన కమిటీ జిల్లా ఇంచార్జిగా రాజశేఖర్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జిగా కేటి.దొడ్డి మండలం కొండాపురం గ్రామానికి చెందిన రాజశేఖర్ ను సమాచార హక్కు చట్టం జోగులాంబ గద్వాల జిల్లా ఇంచార్జ్గా నియమిస్తూ జాతీయ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్. చంటి ముదిరాజ్, కమిటీ సభ్యులు సుర స్రవంతి,మల్లం వెంకటేశం మరియు గద్వాల జిల్లా అధ్యక్షుడు ఇ.మహేష్ గౌడ్ జిల్లా ఇంఛార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జిగా నియమించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని రాజశేఖర్ తెలిపారు.

## కనీస పెన్షన్ పెంపుపై వచ్చే విడియోలను నమ్మకండి

**పాలమూరు మేజర్ న్యూస్:** ఆర్టీసీ,ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఈపీఎస్ పెన్షనర్ల కనీస పెన్షన్ ను కేంద్ర ప్రభుత్వం పెంచినట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను నమ్మవద్దని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు ఎ.రాజసింహుడు, కె.రవీందర్ రెడ్డి లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆగస్టు15 స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ జాతీయ జెండా ఎగురవేసి, ఈపీఎస్ పెన్షనర్ల కనీస పెన్షన్ 7500 రూపాయలకు పెంచినట్లు ఒక నకిలీ విడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుందని, ఇది పూర్తిగా ఫేక్ విడియో అని వారు తెలియజేశారు. ఇలాంటి నకిలీ విడియోలు నిత్యం సోషల్ మీడియాలో అనేకం వస్తున్నాయని, వేలాది మంది పెన్షనర్లు అయోమయానికి గురవుతున్నారని, వాటిని నమ్మవద్దని వారు తెలిపారు. కనీస పెన్షన్ పెంపుదలపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అధికారిక ప్రకటన వస్తుందని, ఇప్పుడు వచ్చేవనీ ఫేక్ విడియోలే నని వారు తెలిపారు.

## కొత్తకోటలో లియో బట్టల షాప్‌ను ప్రారంభిస్తున్న మహేష్ యాదవ్



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని జంబులింగం కాంప్లెక్స్ పదనాపూర్ రోడ్ లో నూతన లియో బట్టల షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మహేష్ యాదవ్. యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై రాజు ,అశోక్, శ్రీకాంత్, రవి, జగదీష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలి.

### - సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపల్ కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు అనుబంధం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన మూడవ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఘటన సభ అధ్యక్షతన వహించగా, మహాసభలు ప్రారంభ సూచికగా సిఐటియు జెండాను జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపల్ కార్మికులకు ప్రమాద బీమా కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జీవితాంతం ప్రజలకు సేవలు అందించిన అందించిన మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకపోగా, కనీసం ప్రమాద బీమాను కూడా కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. రాజీలేని పోరాటాల ద్వారా ప్రభుత్వాల మెడలు వంచి తమ హక్కుల సాధించగలుగుతారని అన్నారు.పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ తమ ప్రాణాలను పణంగా పెట్టి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయస్థాయిలో గుర్తింపును తీసుకొస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.మున్సిపాలిటీలలో ఆదాయ వనరులు ఉన్న, వాటిని సమర్థవంతంగా నిర్వహించడం చేతకాక కార్మికుల వేతనాలు నెలల తరబడి పెండింగ్ లో పెడుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ... రెండవ పీఆర్సీని అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులకు కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేందర్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వివి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ, రవి,కోశాధికారి మహేష్, సంజీవ రాజు, ప్రభుదాస్, లక్ష్మన్న, లక్ష్మి దేవి, లలితమ్మ, సత్యమ్మ, నరేష్, వీరేష్, నాలుగు మున్సిపాలిటీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి చొరవ చూపాలి

### -పిఆర్‌టియు తెలంగాణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యాంబాబు భూపతి సింగ్





**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని సమస్యలన్నింటిని పరిష్కరించాలని నూతనంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన శ్యాంబాబు, భూపతి సింగ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఏఆర్ కన్వెన్షన్‌లో జరిగిన పీఆర్‌టీ యూ తెలంగాణ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చంద్రశేఖర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, రాష్ట్ర అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.శుక్రవారం రాత్రి వరకు జరిగిన పీ ఆర్ టీ యూ తెలంగాణ జిల్లా ఎన్నికలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పదవులకు ఎన్నికలు జరగగా జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న శ్యాంబాబు ను జిల్లా అధ్యక్షుడిగా అన్ని మండలాలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలవగా కొన్ని మండలాలు ఒకరి వైపు మొగ్గు చూపగా మెజారిటీ మండలాలు భూపతి సింగ్ కు ప్రధాన కార్యదర్శిగా మద్దతు తెలపడంతో భూపతి సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ జిల్లా ఎన్నికలకు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చక్రారెడ్డి ఎన్నికల అధికారిక వ్యవహరించి ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గం కొన్ని తీర్మానాలను ఆమోదించి వెంటనే అన్ని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రమాకాంత్, గోనెల శ్రీధర్, రామచంద్ర రాథోడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, రాఘవ, కెంచె రాఘవేందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, విజయ భాస్కర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా చేసిన తీర్మానాలు. ఉపాధ్యాయ సర్వీసు నిబంధనలను రూపొందించి వెంటనే అమలు చేయాలి. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు పంపించాలి. మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలను నిర్వహించాలి. పదివేల పీఎస్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి బీ.ఎడ్ అర్హత ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి. ఎస్ఎస్ఏ, కేజీబీవీ లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం విధానాన్ని అమలు చేయాలి. పండిట్, పీఈటీ అప్గ్రేడేషన్ అనంతరం మిగిలిన భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలి. స్కూల్ అసిస్టెంట్ పోస్టును జిల్లా కేడర్ నుండి జోనల్ కేడర్ గా మార్పు చేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు ఇప్పించాలి.2023 జూలై 1 నుండి అమలు చేయాల్సిన పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలి. పెండింగ్ బిల్లులను అన్నింటినీ వెంటనే క్లియర్ చేయాలి.ఎస్సీ ఎస్టీలకు పదోన్నతులలో అడిక్వసి పేరుతో జరుగుతున్న అన్యాయాన్ని సరి చేయాలి ఉన్నత విద్యను అభ్యసించే వారికి జీవో 342 ప్రకారం అనుమతించాలి.ఎంఈఓ డిప్యూటీ ఈవో పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి.జూనియర్ లెక్చరర్లుగా, డైట్ లెక్చరర్స్‌గా స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్

### - వికలాంగులుమరియు చేయూత పెన్షన్ దారులు మహా గర్జన జయప్రదం చేయండి : మకాం శ్రీనివాసులు

### - విహెచ్‌పిఎస్, వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వికలాంగుల, వృద్ధులు, వితంతువుల, ఒంటరి మహిళల చేయూత, పెన్షన్ దార్ల సమావేశం వనపర్తి కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల లో సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడుతూ వికలాంగుల, వృద్ధులు, వితంతువుల, చేయూత, పెన్షన్ దార్ల ఇతర పెన్షన్ దారుల మహా గర్జన హైదరాబాద్ ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు హాజరవుతున్నారు కావున వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహా గర్జన. స్థలం : పరేడ్ గ్రౌండ్ గతంలో పరేడ్ గ్రౌండ్ లోనే జరిగిన ధర్మ యుద్ధాన్ని, విశ్వరూపాన్ని తలపించేలా వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహాగర్జన నిర్వహిద్దాం. 50 లక్షల పేద కుటుంబాలకి చెందిన పెన్షన్ దారుల సమస్యలను పాలక ప్రతిపక్షాలు విస్మరించిన ఈ సమయంలో మనం నిర్వహించబోయే ఈ గర్జనను అత్యంత సవాలుగా తీసుకుందాం. అందుకే ఈనెల 17న రంగారెడ్డి జిల్లా బాలాపూర్ లో అత్యవసర ఎమ్మార్పీఎస్, వి హెచ్ పి ఎస్ తో పాటు అన్ని అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ జయప్రదం చేయాలనిపిలుపునిచ్చారు.వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచాలి, వృద్ధులు, వితంతువుల, ఒంటరి మహిళలు, ఇతర పెన్షన్లను, 4000 పెంచాలని డిమాండ్ సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు, వృద్ధులకు ,వితంతువులకు, చేయూత పెన్షన్దారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేయూత, పెన్షన్ దారులకు ఇతర పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ గంధం లక్ష్మయ్య మాదిగ వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు గంధం కృష్ణయ్య మాదిగ విహెచ్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి శ్రీనివాసులు విహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, కుశ కుమార్ విహెచ్‌పిఎస్ వనపర్తి పట్టణ అధ్యక్షులు బాజ శేఖర్ విహెచ్‌పిఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి విహెచ్‌పిఎస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు, మచ్చ తిరుపతి మాదిగ, మొలకలపల్లి పరుషరాముడు మాదిగ ఎం ఎస్ ఎఫ్ నాయకులు దేవని రమేష్ మాదిగ శాంతి కుమార్ మాదిగ, వెంకట్ రాములు మాదిగ, రేవల్లి శ్రీను మాదిగ వంగాలి నాగరాజు మాదిగ, బాలరాజు ,వడ్డెమన్ రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో ఆర్థిక సహాయం



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మాచుపల్లి గ్రామానికి చెందిన శివకుమార్ ఫోటోగ్రఫీ వృత్తి చేసుకునేవాడు. ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి కింద పడి కాలుకు గాయమవడం తో తోటి ఫోటోగ్రాఫర్ యూనియన్ నాయకులు విషయం తెలుసుకుని ఆర్థిక ఇబ్బందులతో ఉన్న శివకుమార్ ఇంటికి వెళ్లి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ యూనియన్ నాయకులు వినోద్ కుమార్, రాము, ఆంజనేయులు, చెన్నకేశవులు, శ్రీకాంత్, ఏ.మహేష్, జి.మహేష్ ,సుదర్శన్, బాలాజీ. తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25, 26 న జరిగే అఖిల భారత ఐక్య రైతు సంఘ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**ఆత్మకూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏ.ఐ.యు.కే.ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ ఈ నెల.ఆగస్టు 25 .26 తేదీలలో జరుగుతుందనీ ఈ మహా సభ గోడపత్రిక ను శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ%శీ% దగ్గర నాయకులు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఎఐయుకెఎస్) జిల్లా అధ్యక్షులు కె. రాజన్న,జిల్లా కార్యదర్శి జి. వెంకటయ్య, టియు సిఐ జిల్లా ఉపాధ్యక్షులు సి రాజు, కుర్మన్న, వెంకటన్న, మల్లేష్, సల్వా రెడ్డి, ఎ లింగన్న, కుర్వ నరసింహ,తదితరులుపాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమ నాయకుడు వడ్డె రాములు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రానికి చెందిన మలిదశ ఉద్యమ నాయకుడు కాంగ్రేస్ నాయకులు వడ్డె రాములు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. వేడుకలు శనివారం ఎమ్మెల్యే నివాసంలో దమగ్నపురం గ్రామంలోఘనంగా జరిగాయి. మండల పార్టీ సమన్వయకమిటీ సభ్యుల తో కలిసి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.వడ్డె రాములుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కొత్తకోట మదనాపురం చిన్న చింతకుంట మండలాల నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డకు అవమానం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ఏదుల మండలానికి వచ్చే విషయాన్ని మండల అధ్యక్షుడు బాలు నాయక్ కు ఎటువంటి సమాచారం అందించకపోవడం గిరిజన బిడ్డను అవమానించడమే అని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్ అన్నారు గిరిజనులు రాజకీయంగా ఎదుగుదలను చూసి ఓర్వలేక మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి ఇటువంటి సమాచారం అందించలేదని తీవ్రమైన బాధాకరమైన విషయం అని అన్నారు ఎంపీ సమావేశానికి వెళ్లకుండా నిరసన తెలిపినట్లు తిరుపతి నాయకులకు తెలిపారు ఇలాంటి చర్యలు మరోసారి జరగకుండా చూసుకోవాలని ఆయన అన్నారు.

## జే పీ ఎన్సిఈ చైర్మన్ రవికుమార్ ను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన జయప్రకాశ్ నారాయణ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కెఎస్ రవి కుమార్ ను మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. ఇటీవల హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసి గాల్ బ్లాడర్ ను తొలగించగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకున్న ఆయనను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ శనివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి - టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట ప్రధాన రోడ్డు ఏక్లాస్పూర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసులు ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి సరియైన పత్రాలు లేని వాహనాలకు 49 కేసులకు గాను 23,500/- రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు.

## అంగరంగ వైభవంగా కనకాద్రి బ్రహ్మోత్సవాలు

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట మండలం అబంగాపూర్ నెమలిలపల్లి లో వెలసిన శ్రీ కనకాద్రీ బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి స్వామివారికి జెల్ది బిందే ,పల్లకి సేవ. కార్యక్రమాలు ఎంతో అంగరంగ వైభవంగా భక్తుల కోలాహలం మధ్య కొనసాగింది గురువారం మధ్యహ్నం రెట్ట పట్ల కార్యక్రమం ఉంటుందని ఆలయ సభ్యులు తెలిపారు ఇట్టి జాతర మహోత్సవాన్ని కి నారాయణపేట నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపుతున్నారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకొ కుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

## జాతి గర్వించదగిన నేత వాజ్‌పేయ్



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ 7వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించారు. భాజపా బూత్ కమిటీ అధ్యక్షుడు సి. అశోక్ కుమార్ వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన దూరదృష్టి నాయకత్వాన్ని స్మరించారు. కార్యక్రమంలో మహేష్ గౌడ్, ఆంజనేయులు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్ల చరిత్ర కనుమరుగు...

### వందేళ్ల చరిత్ర గల వృక్షం తొలగింపు.
### రోడ్డు విస్తీరణంలో చరిత్ర కనుమరుగు.
### రావి చెట్టును చూసేందుకు వస్తున్న ప్రజలు..



**కోస్గి మేజర్ న్యూస్:** చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన ఆనవాళ్లు కనుమరుగవుతున్న సంఘటనలు ఉన్నాయి. కోస్గి పట్టణంలో ఊరడమ్మ ఆలయం దగ్గర వందేళ్ల రావిచెట్టు చరిత్రకు సాక్ష్యంగా నిలిచింది. కోస్గి నుండి పరిగి వెళ్లే రహదారిలో ఊరడమ్మ దేవాలయం దగ్గర ఉన్న రావిచెట్టును రోడ్డు విస్తీర్ణంలో భాగంగా తొలగిస్తున్నారు.కోస్గి పట్టణ ప్రజలకు రావిచెట్టు తొలగిస్తున్నారని తెలిసి చూసేందుకు వస్తున్నారు. చిన్న గ్రామముగా ఉన్న కోస్గి కాలక్రమేణా పెద్ద పట్టణంగా మారిన రావిచెట్టు తో ఇక్కడి ప్రజలకు రావిచెట్టు అంటేనే అనుబంధంగా, ఒక గుర్తింపుగా మారింది. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న భారీ వృక్షం వేర్లు పట్టణం మొత్తం వ్యాపించి ఉన్నా కనుమరుగుకాక తప్పడంలేదు.

## పెన్షన్లను పెంచి ప్రభుత్వం మాట నిలుచుకోవాలి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పానుగంటి సిద్దు



**లింగాల, మేజర్‌న్యూస్:** వృద్ధులకు, వితంతువులకు, చేనేత బీడీ ,కార్మికులకు వికలాంగులకు పెన్షన్ పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పానుగంటి సిద్దు మాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఈనెల 26న అచ్చంపేటలో నిర్వహించబోయే నియోజకవర్గ నియోజకవర్గ శాయిన్ పేటలో పెన్షన్ దారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రు.6000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత గీత, బీడీ కార్మికులు, డయాలసిస్,హెచ్ఐవి రోగులకు రూ. 4000, కండరాల క్షీణత రోగులకు రూ.15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. 26 న అచ్చంపేటలో సాయంత్రం 4 గంటలకు జరిగే సమావేశానికి మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధుడు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళల గ్రామ కమిటీని నియమించారు.

## గండి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎస్పీరావుల గిరిధర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని వనపర్తి ఎస్.పి రావుల గిరిధర్ మండల పరిధిలోని బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దర్శించుకున్నారు ఆలయ సిబ్బంది ఎస్పి రావుల గిరిధర్ కు ప్రత్యేకంగా స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు చేశారు ఆలయ చైర్మన్ పెంటారావు కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షు లు నాగశేష్ యాదవ్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి 5000 పంపించగాగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవత దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ప్రేమ్ కుమార్ యాదవ్ బాలకృష్ణ నాయుడు తదితరులు ఉన్నారు.

# వేణుగోపాల స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన వాకిటి లలిత

## - కృష్ణాష్టమి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు



**మక్తల్ మేజర్‌న్యూస్:** శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా పట్టణ కేంద్రంలో వెలసిన వేణుగోపాలస్వామి ఆలయంలో నూతన సంప్రదాయానికి మంత్రి వాకిటి శ్రీహరి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి అందుబాటులో లేకపోవడంతో ఆయన తరపున మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకుముందు పసుపుల వద్ద ఉన్న కృష్ణానది నుంచి జల్ది బిందె తీసుకువచ్చే కార్యక్రమంలో మంత్రి సతీమణి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వాకిటి లలిత మాట్లాడుతూ పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయానికి ఎంతో చారిత్రాత్మక ప్రశస్థి ఉందని, స్వామివారిని కొలిచిన వారికి వెంటనే సమస్యలు తొలగి అనుకున్నవన్నీ పూర్తవుతాయని నమ్మకం ఉందని తెలిపారు. ఆలయ పునర్ వైభవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, ఏ రవికుమార్, డాక్టర్ శ్రీరామ్, తిరుపతి నర్సింలు, కావలి శ్రీహరి, కట్టా వెంకటేష్, కావలి ఆంజనేయులు, నాగరాజ్, బోయ వెంకటేష్, గుంతలి రవి, కల్లూరి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క నెలలోనే 29 ఎల్‌ఓసిలు అందించిన ఘనత ఎమ్మెల్యే మెగారెడ్డి

## - యువజన కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** నిరుపేదల ఆరోగ్యం పట్ల వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక తరువతో ఒక జులై నెలలోనే 29 ఎల్‌ఓసిలు అందించి ఘనత అని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు పేదల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉంటారని ఇందుకు ఉదాహరణ అని ఆయన తెలిపారు ఆర్థిక స్తోమత సరిపోక మెరుగైన వైద్యం చేయించుకోలేకపోతున్న వారికి నేనున్నాను అనే ధైర్యం ఇవ్వగల వ్యక్తి ఎమ్మెల్యే అని అన్నారు ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరపున వారి చికిత్సకు సరిపోయేంత చెక్కు లను మంజూరు చేయించి తన మానవత్వాన్ని చాటుకున్నారని తెలిపారు జూలై నెలలో 30 రోజుల్లో రోజుకు ఒకఎల్‌ఓసి చొప్పున 29 ఎల్వోసీ ను మంజూరు చేయించారని మొత్తం 68,80,000 విలువగల 239 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించారని తెలిపారు ప్రభుత్వం నుంచే కాకుండా తన కష్ట జీతాన్ని పార్టీలకు అతీతంగా భేదాభిప్రాయం లేకుండా ఆపదలో ఉన్న వారికి ఆలోచించకుండా మేఘన అభయస్తం అందించి పేదల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధిని చాటుకున్నారని వివరించారు.

# అంగరంగ వైభవంగా రథోత్సవము



**వంగూరు మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీగెలువలాంబ మాత జాతర ఉత్సవాల్లో భాగంగా శని వారం ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రాథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో పూజా కార్యక్రమాల అనంతరం రథోత్సవాన్ని అమ్మవారి ఆలయం చుట్టూ భక్తులు యువకులు కేరింతలు కొడుతూ లాగుతూ ప్రదక్షణ చేశారు. రథోత్సవాన్ని తిలకించడానికి చుట్టుముట్టు గ్రామాల నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి మహిళలు యువకులు భక్తులు విచ్చేసితిలకించారు. అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా రాత్రికి శ్రీకృష్ణ జననము డోలారోహణము కార్యక్రమం నిర్వహించబడును. ఆలయ కమిటీ చైర్మన్ నకినమోనిశేఖర్ మాజీ చైర్మన్ జువ్వ కృష్ణయ్య జనార్ధన్ అక్కి మురళి ఎల్లా గౌడ్ సుమన్ చక్రవర్తి దేవేందర్ యాదగిరి వివిధ గ్రామాలభక్తులు యువకులు పాల్గొన్నారు.

# ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌ను, గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ వినతి చేశారు. శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం కాలంలో మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో విగ్రహం కోసం సాగర్ పార్క్ వద్ద స్థలాన్ని పరిశీలించి, రూ.3 కోట్లు మంజూరు చేస్తూ 2022 నవంబర్ 30న మెమో జారీ చేసినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా పనులు ఆగిపోయాయని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అయినప్పటికీ విగ్రహ ఏర్పాటులో ఎలాంటి పురోగతి జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 18న పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా భూమిపూజ జరిపి విగ్రహాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. అలాగే జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టడం, పెండింగ్‌లో ఉన్న గీతా కార్మికుల ఎక్స్‌గ్రేషియాలను విడుదల చేయడం వంటి అంశాలపై కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మాజీ ఎంపీ నర్సయ్య గౌడ్‌ను కోరారు.

# తెగిన చెరువు కట్ట పునరుద్ధరణ




**పాలమూరు మేజర్ న్యూస్:** పట్టణంలో వరుసగా కురిసిన భారీ వర్షాల కారణంగా డివిటిపల్లి రైల్వే స్టేషన్ పక్కన ఉన్న తెగి పోయిన చెరువు కట్ట, రహదారి రోడ్డు పునరుద్దరణ పనులు శనివారం చేపట్టారు. డివిడిపల్లి కాంగ్రెస్ యువ నాయకులు జే చంద్రశేఖర్ దగ్గరుండి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలతో దెబ్బతి న్న చెరువు కట్ట రహదారి విషయం ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే జెసిబి సహాయంతో పనులు చేపట్టడం సంతోషకరమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దివిటిపల్లి గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి, అనంతరెడ్డి, బాలు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యాలయంలో భారత మాజీ ప్రధాని వాజ్ పేయ్ వర్ధంతి కార్యక్రమం




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** భారతమాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి వర్ధంతి కార్యక్రమం శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర గౌడ్ మాట్లాడుతూ వాజ్ పేయి మధ్యప్రదేశ్‌లోని గాల్వియర్ ప్రాంతంలో 1924 డిసెంబర్ 25వ తేదీన జన్మించారు. ఆయన బాల్యం నుంచే రాష్ట్రీయ స్వయంసేవ సంఘంలో సభ్యునిగా చేరి సంఘ ప్రచారంగా పనిచేశారు. వాజ్ పేయి మన దేశానికి మూడుసార్లు ప్రధానమంత్రిగా పనిచేశారు. 1980లో భారతీయ జనతా పార్టీని స్థాపించారు మరియు దానికి మొదటి అధ్యక్షునిగా ఆయనే వ్యవహరించారు. 1977లో మొరార్జీ దేశాయి ప్రధానిగా ఉన్న సమయంలో ఆయన విదేశాంగ మంత్రిగా పనిచేశారు. ఈయన ప్రధానిగా ఉన్న సమయంలోనే రాజస్థాన్ లోని ప్రోక్రన్‌లో అణు పరీక్షలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. భారతదేశంలో కటక్ మరియు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు జాతీయ రహదారుల అనుసంధానం ఉండాలని నేషనల్ హైవేలను నిర్మాణం చేయించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు రోడ్లు అనుసంధించడానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. పద్మ విభీషణ్ మరియు భారతరత్న అవార్డు కూడా ఆయన పొందారు. 2018 ఆగస్టు 16 తేదీన పరమ పదించారు. వారు చనిపోయిన ఆగస్టు 16వ తేదీని కేంద్ర ప్రభుత్వం సుపరిపాలన దినోత్సవం గా ప్రకటించడం జరిగింది.అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయంసెక్రటరీ చందు, టౌన్ ప్రధాన కార్యదర్శులు బొట్టు శీను జగదీశ్వర్ రెడ్డి, మాజీ టౌన్ అధ్యక్షులు రాము, నాయకులు సుధాకర్, సైదులు, చారి, బాలస్వామి, లక్ష్మ రెడ్డి, సంజీవ్ రెడ్డి, మొదలగు వారు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఇండ్లను కాలనీ సమస్యలను పరిశీలించిన తాసిల్దార్ కృష్ణయ్య



**దేవరకద్ర. మేజర్ న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రం లోని శనివారం నాడు స్థానిక తహసిల్దార్ కృష్ణయ్య. అంబేద్కర్ నగర్ ఏరియాలో శిథిలావస్థలో ఉన్నటువంటి ఇండ్లను పూరి గుడిసెలను పరిశీలించారు అనంతరం. భారీగా వర్షాలు పడడంతో. ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోకపోతే రోగాలు వచ్చే అవకాశం ఉంటుందని నీటి సంపులను కూడా పరిశీలించి స్థానిక కాలనీవాసులకు తెలియజేశారు. ఇలాంటి నీటి నిల్వ ఉంటే.అంటూ వైద్యులు. అంటు రోగాలు వస్తాయని నీటిని నిలువ ఉంచకుండా చూసుకోవాలని నీటి నిల్వ ఉన్న సంపును కిందికి తొలగించి క్లియర్గా చేసి సూచించారు. వైద్యాధికారులు ఏరియా ఆశా వర్కర్ గమనించి ప్రజలకు. కాలనీలో తిరుగుతూ అవగాహన కల్పించాలని వారు తెలియజేశారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757